# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం 11 నవంబర్ 2025 పేజీలు 8




2023లో ట్రాఫిక్ డిసిపి కార్యాలయాన్ని కూల్చేస్తున్న.. ఫైల్‌ఫోటో..

# మైసా కన్‌స్ట్రక్షన్ కోసం..!

# ప్రభుత్వ భూమి ధారాదత్తం..!

## ట్రాఫిక్ డీసీపీ కార్యాలయాన్ని కూడా కూల్చేసి మరీ, బిల్డర్‌కి అప్రోచ్ రోడ్..!



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్..

- గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ దురాగతం.. నియంతృత్వ విధానానికి నిదర్శనం..
- పేట్ బషీరాబాద్ సర్వే నెం.23లో ట్రాఫిక్ డిసిపి ఆఫీస్‌కి 2007లో కేటాయింపు..
- రూ.కోటి వ్యయంతో నూతన కార్యాలయం నిర్మించిన రెండు రోజుల్లోనే కూల్చివేత..
- అక్రమార్కుల అప్రోచ్ రోడ్డుకు ప్రభుత్వ కార్యాలయాలు కూల్చేసే సంస్కృతి..
- ప్రభుత్వాలు మారినా..! తెలంగాణలో ప్రభుత్వ భూములకు రక్షణ లేదు..
- బిల్డింగ్‌లో 1200 గజాలు..అప్రోచ్ రోడ్డుకు 2 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా..
- కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి ఆక్రమణ తొలగించి, కాపాడాలని డిమాండ్..
- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..

-2లో



ప్రభుత్వ భూమి 1200 గజాలు ఆక్రమణతో "మైసా కన్‌స్ట్రక్షన్" 10 మతస్తులు..

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల భాగస్వామ్యం, తోనే ఉద్యమం ఉధృతంగా కొనసాగినా..! రాష్ట్రం ఏర్పాటు మాత్రం గత బీఆర్ఎస్ పాలకుల తీరు నియంతృత్వ విధానాన్ని అనుసరించారు.. తమ బీఆర్ఎస్ పార్టీకి చెందిన మైసా కన్‌స్ట్రక్షన్ కంపెనీకి, అప్రోచ్ రోడ్డు లేదని భావించి, ఏకంగా ట్రాఫిక్ డిసిపి కార్యాలయాన్నే కూల్చేసిన మూరు?లు.. నాటి ప్రభావం నేటికీ ప్రజలపై పడుతుంది.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ..! నాడు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన వాటిని స్వాధీన పరుచు కోవడంలోనూ, కాంగ్రెస్ పాలకులు విఫలమయ్యారు.. మైసా కన్‌స్ట్రక్షన్ కంపెనీ కబ్జా చేసిన స్థలాన్ని, నేటికీ స్వాధీన పంచుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం ద్వారా.. ఆకుల సతీష్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 10:**

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- పంట ఉత్పత్తులు నష్టపోకుండా అప్రమత్తం
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్, తుమ్మల
- 4 వారాల్లో 80 లక్షల టన్నుల లక్ష్యానికి చేరాలని ఆదేశాలు

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో వరిధాన్యం, పత్తి, మొక్కజొన్న, సోయాచిక్కుడు పంట ఉత్పత్తుల కొనుగోళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖల మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతులకు సమయానికి



-2 లో

## ఎన్నికల సమయాల్లో నిబంధనల

# ప్రకారమే కేసుల నమోదు



-3 లో

- మార్గదర్శకాలు జారీ చేయాలంటూ డీజీపీకి హైకోర్టు ఆదేశం
- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిపై కేసు కొట్టివేత
- సెక్షన్ 188 కింద పైలట్ రోహిత్‌రెడ్డిపై నమోదైన కేసునూ కొట్టివేసిన న్యాయమూర్తి

# మైసా కన్‌స్ట్రక్షన్ కోసం..! ప్రభుత్వ భూమి ధారాదత్తం..!




2023 నాటి.. ట్రాఫిక్ డిసిపి కార్యాలయం.. ఫైల్‌ఫోటో




మైసా కన్‌స్ట్రక్షన్ కంపెనీ కోసం, అప్రోచ్ రోడ్డు ఇదే.. ప్రభుత్వ భూమి..రెండు ఎకరాలు..

## ప్రభుత్వ భూమిలోనే మైసా కన్‌స్ట్రక్షన్‌కి అప్రోచ్ రోడ్డు..

మైసా కన్‌స్ట్రక్షన్‌కి అప్లోచ్ రోడ్ లేకపోవడంతో సర్వే నెంబర్ 23లో ట్రాఫిక్ డిసిపి కార్యాలయాన్ని కూల్చేసి, సంబంధిత ప్రభుత్వ స్థలాన్నే అప్రాచ్ రోడ్డుగా చూపించుకుని, అనుమతులు పొందారు..! అంతటితో ఆగకుండా బీటి రోడ్డును కూడా దర్జాగా నిర్మించుకున్నారని మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మను చౌదరికి ఆకుల సతీష్ వివరించారు.. మైసా కన్‌స్ట్రక్షన్ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఓ మంత్రికి చెందిన, నిర్మాణ సంస్థ అయినందుననే..! అప్రోచ్ రోడ్డుకి అడ్డంగా ఉందని..! నూతన డిసిపి కార్యాలయాన్ని కూడా, కూల్చేసిన ప్రబుద్ధులు..

**సర్వే నెం.23 ప్రభుత్వ భూమిని గుర్తించి, గతంలో కూల్చేసిన ట్రాఫిక్ కార్యాలయానికి, మరియు ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలం వారికే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని సతీష్ డిమాండ్.. మాస్టర్ ప్లాన్ రోడ్డు అంటూ ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని ప్రైవేటు వ్యక్తులు రోడ్డు వేయడంపై, హైకోర్టులో "డబ్ల్యు.పి నెం. 12134/2025 సరైన కౌంటర్ దాఖలు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌ను కోరారు.. ప్రభుత్వ భూమి ఆక్రమణతో, ఆక్రమ అనుమతులు పొందిన మైసా కన్‌స్ట్రకన్ కంపెనీపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సతీష్ డిమాండ్ చేశారు..**

-

మొదటి పేజి తరువాయి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, నిరంకుశత్వంగా వ్యవహరించి, ప్రైవేటు వెంచర్ నిర్వహకునికి, ప్రభుత్వ భూమిని కట్టబెట్టేందుకు, నాటి పాలకులు నియంతృత్వంగా వ్యవహరించిన తీరు ప్రజలను భయాందోళనకు గురిచేసింది.. ఏకంగా ట్రాఫిక్ డిసిపి కార్యాలయాన్ని నిర్మించిన రెండు రోజులకే, కూల్చేసి..! రూ.కోట్లు విలువైన, సంబంధిత స్థాలాన్ని, మైసా కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ధారాదత్తం చేశారని, ఆకుల సతీష్ కలెక్టర్‌కి వివరించారు..

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం, పేట బషీరాబాద్ సర్వే నెంబర్ 23 ప్రభుత్వ భూమిని ట్రాఫిక్ డిసిపి కార్యాలయం కోసం 2007లోనే కేటాయించారు..అయితే 2023 లో రూ.కోటి వ్యయంతో ట్రాఫిక్ కార్యాలయం నిర్మించి ప్రారంభించారు..నిర్మించిన రెండు రోజుల్లోనే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దురాగతానికి పాల్పడింది.. తమ పార్టీకి చెందిన బిల్డర్‌కు అప్రోచ్ రోడ్డు కోసం హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ రోడ్‌గా చూపించి, నూతనంగా నిర్మించిన ట్రాఫిక్ డిసిపి కార్యాలయాన్నే కూల్చేశారని, అదే స్థలాన్ని మైసా కన్‌స్ట్రక్షన్ కంపెనీ హైరైజ్ టవర్ నిర్మాణానికి అప్రోచ్ రోడ్డుగా చూపించి, అనుమతులు తీసుకున్నారని ఆకుల సతీష్ ఆరోపించారు.

## నిర్మాణంలో 1200 గజాలు.. అప్రోచ్ రోడ్డుకు 2 ఎకరాలు..

మైసా కన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన నిర్మాణంలో దాదాపు 1200 గజాలు ప్రభుత్వ భూమి ఆక్రమించుకోగా..! 2 ఎకరాలు ఆక్రమణతో అప్రోచ్ రోడ్డు వేశారు.. లేకపోతే నిర్మాణ అనుమతులు లభించేవి కావు..! తక్షణమే సర్వే నెంబర్ 23లో మైసా కన్‌స్ట్రకన్ ఆక్రమించుకున్న స్థలంపై ఏడి సర్వే నిర్వహించాలని, సర్వేనెం.23 ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వ భూమి అప్రోచ్ రోడ్డుగా చూపించుకున్నా మైన కన్‌స్ట్రకన్ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని సతీష్ డిమాండ్ చేశారు..

## ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలి..

పేట్ బషీరాబాద్ సర్వే నెం.23 ప్రభుత్వ భూమి కబ్జాపై, హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసి ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని, సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు..అనంతరం ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం, పెట్ బషీర్ బాద్ గ్రామ శివారు సర్వేనెంబర్ 23లో 5.25 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అందులో, కొంత భూమి ప్రవేట్ పాఠశాలకు, మరికొంత ఎన్‌సిఎల్ కాలనీ పార్కుస్థలంగా..! కొంత గతంలోనే హర్ష హాస్పటల్ ఆక్రమణలో ఉన్నట్టు సతీష్ తెలిపారు.. కానీ మైసా కాడల్ కన్‌స్ట్రకన్ కంపెనీ, సర్వే నెంబర్ 23 ప్రభుత్వ భూమిలో 1200 గజాలు ఆక్షమించుకున్న స్థలాన్ని, సర్వే నెం.,24 పట్టాభూమిగా చూపించి, జిహెచ్ఎంసి నుంచి 10 అంతస్తుల నిర్మాణానికి అనుమతులు (1/C2 5/03336/2020) పొందడం విశేషం..

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- మొదటి పేజి తరువాయి

చెల్లింపులు చేయడమే కాకుండా, నిల్వ సౌకర్యం, రవాణా సదుపాయాలు కల్పిస్తూ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని, పంటలు నష్టపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 45 శాతం ధాన్యం కొనుగోలు చేయగా.. వచ్చే 4 వారాల్లో మొత్తం ధాన్యం కొనుగోళ్లలో 55 శాతం పూర్తి చేసి మొత్తం 80 లక్షల టన్నుల లక్ష్యానికి చేరాలి. ధాన్యం పత్తి, ఇతర పంట ఉత్పత్తుల సేకరణకు సోమవారం వారు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎస్ రామకృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్, తుమ్మల మాట్లాడారు.

**రికార్డు స్థాయిలో కొనుగోళ్లు: ఉత్తమ్**

ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ కొత్త మైలురాయిని అధిగమించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 8.54 లక్షల టన్నుల కొనుగోళ్లు పూర్తయ్యాయి. నిరుటి కంటే ఇది రెండింతలు ఎక్కువ. ఇప్పటివరకు 3.95 లక్షల టన్నుల సన్నాలు, 4.59 లక్షల టన్నుల దొడ్డు ధాన్యం కొన్నాం. ఈ ఏడాది 1,21,960 మంది రైతులు రూ.2,041.44 కోట్ల విలువైన ధాన్యం విక్రయించారు. ఇందులో రూ.832.90 కోట్లు ఇప్పటికే చెల్లించగా, మిగిలిన రూ.1,208.54 కోట్లు 48 గంటల్లో చెల్లిస్తాం. సన్నాల బోనస్ మొత్తం గత ఏడాది రూ.43.02 కోట్లు ఉండగా.. ఈ సంవత్సరం రూ.197.73 కోట్లకు పెరిగింది. అందులో రూ.35.72 కోట్లు చెల్లించాం. వర్షాలతో తడిసిన ధాన్యాన్ని తక్షణమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి, దాని కోటా కేటాయింపుల కోసం ప్రతిపాదనలు పంపాలి.

**నవంబరు కీలకం: మంత్రి తుమ్మల**

"మొంథా తుపాను నుంచి రైతులు కొంతవరకు కోలుకుంటున్న సమయంలో.. మళ్లీ వర్షాల వల్ల లేదా పాలన జాప్యాల వల్ల రైతులు నష్టపోరాదు. ధాన్యం తడవకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ షీట్లు అందుబాటులో ఉంచాలి. నవంబరు నెల పంటల సేకరణకు అత్యంత కీలకం. పత్తి కొనుగోళ్ల పరిమితిని ఎకరాకు 7 క్వింటాళ్ల నుంచి 12 క్వింటాళ్లకు పెంచేందుకు, తేమ శాతం నిబంధనలను సడలించాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వర్షాల కారణంగా రంగు మారిన సోయాబీన్ పంటను కొనడానికి అనుమతించాలి. తుపాను కారణంగా జరిగిన నష్టాలపై వ్యవసాయశాఖ రూపొందించిన పంటనష్టం నివేదికను పంపాం. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

# గ్రామపాలన, ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి



**జయశంకర్ భూపాలపల్లి. పెన్ పవర్:**,గ్రామ స్థాయి పరిపాలనా విధానాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారులు, విద్యా, వైద్య, వ్యవసాయ, మహిళా, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ, డిఆర్డీఓ, ప్రణాళిక శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులు గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులపై ప్రత్యక్ష అనుభవం అవసరమని, అందుకోసం ఫీల్డ్ లెవల్ ఫంక్షనరీలతో సమన్వయం, గ్రామాలలోని ప్రజలతో నేరుగా ఇంటరాక్షన్ జరగాలని సూచించారు. సేవలు, సంక్షేమ పథకాల అమలు, సమస్యల గుర్తింపు, తక్షణ పరిష్కారంపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. పలిమెల, మహా ముత్తారం మండలాల్లో అధికారులతో కలిసి ప్రాంతాలనుసందర్శించి మహిళా సంఘాలు, రైతులు, యువతతో ఇంటరాక్షన్ కావాలని సూచించారు. పలిమెల, మహా ముత్తారం మండలాలను నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించిందని, ఐదు సెక్టారులుకుసంబంధించి 49 ఇండికేటర్లు, 81 పారామీటర్లు నిర్దేశించినట్లు తెలిపారు. జిల్లాలో 76 శాతం అడవులు విస్తరించి ఉన్నాయని వివరించారు. 12 మంది అధికారులు రెండు బృందాలుగా పలిమెల, మహా ముత్తారం మండలంలో పర్యటన చేయనున్నారని, ఇట్టి పర్యటనకు సంబంధించి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, అవసరాలను తెలుసుకుని ఆచరణలోకి తీసుకువెళ్లే విధంగా యంత్రాంగానికి సూచనలు చేయాలని సూచించారు. అధికారుల పర్యటనకు స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్వీసెస్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, వ్యవసాయ అధికారి బాబూరావు, డిఆర్డీఓ బాల కృష్ణ, సీపీఓ బాబూరావు, సంక్షేమ అధికారి మల్లేశ్వరిజితదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయాల్లో నిబంధనల ప్రకారమే కేసుల నమోదు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నికల సమయంలో అధికారుల ఆదేశాలను అమలుచేయలేదన్న కారణంతో కేసులు నమోదుచేసే ముందు సుప్రీంకోర్టు, మద్రాసు హైకోర్టులు జారీచేసిన మార్గదర్శకాలను పాటించాల్సిన అవసరం ఉందని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ మేరకు మార్గదర్శకాలను రూపొందించి.. అమలుచేసేలా చర్యలు తీసుకోవాలంటూ డీజీపీకి ఆదేశాలు జారీచేసింది. వచ్చే ఎన్నికల్లో అయినా ఈ మార్గదర్శకాలను అమలుచేసేలా చూడాలని పేర్కొంది. కేసుల నమోదులో నిబంధనలను అమలుచేయలేదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, భారత రాష్ట్ర సమితి మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిలపై నమోదు చేసిన కేసులను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పటాన్‌చెరులోని ఓ ఫంక్షన్‌హాలులో డబ్బు పంపిణీ చేస్తున్నారన్న అభియోగంపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ మహిపాల్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ సోమవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా.. పోలీసులు కేసు నమోదుచేసిన తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఐపీసీ సెక్షన్188 కింద కేసులు నమోదు చేసినపుడు సీఆర్‌పీసీ సెక్షన్195లో పేర్కొన్న ప్రక్రియను అనుసరించాల్సి ఉందని 2018లోనే సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొందని, ఇటీవల మద్రాసు హైకోర్టు సింగిల్ జడ్జి కూడా మార్గదర్శకాలు జారీ చేశారన్నారు. అయితే ఈ కేసు నమోదుచేసే సమయంలో ఆ ప్రక్రియను అమలుచేయలేదని తప్పుబట్టారు. ఫిర్యాదు చేయగానే.. ఏమీ పరిశీలించకుండా కేసు నమోదు చేస్తున్నారన్నారు. ఈ సెక్షన్ కింద అభియోగాలకు రాతపూర్వకంగా ఆధారాలుండాలన్నారు. ఫిర్యాదు, ఎఫ్‌ఐఆర్ లేదంటే అభియోగపత్రంలో అయినా పేర్కొనాలన్నారు. ఇవేవీ లేకుండా కోర్టు కూడా అభియోగపత్రాన్ని విచారణ నిమిత్తం పరిగణనలోకి తీసుకోరాదని స్పష్టం చేశారు. మహిపాల్‌రెడ్డిపై కేసు నమోదు సందర్భంగా భారత రాష్ట్ర సమితికి చెందిన నలుగురు రూ.52,400 నగదుతోపాటు కొంతమంది ఓటరు ఐడీలను కలిగిఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారని .. అయితే ఇందులో ఓటర్లున్నారా.. లేదా.. అన్నది పేర్కొనలేదన్నారు. ఓటర్లు లేకుండా డబ్బు ఎవరికి పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. ఓటర్లు ఉన్నట్లు ఫిర్యాదులోగానీ, అభియోగపత్రంలోగానీ లేదని అందువల్ల ఈ కేసును కొనసాగించలేమంటూ.. కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. సెక్షన్188 కింద పైలట్ రోహిత్‌రెడ్డిపై నమోదైన కేసును కూడా కొట్టివేశారు. ఇలాంటి కేసులు లెక్కకుమించి పెండింగ్‌లో ఉన్నాయని, దీనివల్ల సమయం వృథా అవుతోందని, ఇకపై మార్గదర్శకాలు జారీ చేయాలంటూ డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు.

# నవంబర్-14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:**మండల కేంద్రమైన పాములపాడులోని, శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబరు-14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ 14వ తేదీన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు- బాలల దినోత్సవం, 15వ తేదీ పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఉంటుందన్నారు. 16వ తేదీ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని, 17, 18 తేదీలలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహిస్తామని, 19వ తేదీ స్వర్గీయ భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వ తేదీన ముగింపు వేడుకలలో గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందినవిద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. కాబట్టి ఈ కార్యక్రమాలలో మండల ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# హోటల్ లో దూసుకుకెళ్లిన కారు..ఒకరికి గాయాలు

**మెదక్ పెన్ పవర్:**మెదక్ జిల్లా నార్సింగి మండలం వల్లూరు గ్రామం జాతీయ రహదారి పక్కన ఉన్న ఎల్లబోయిన భూపాల్ కు చెందిన హోటల్ పై కారు దూసుకెళ్లింది. ఘటనలో ఒకరికి గాయాలు అయ్యాయి. ఒకరికి పెను ప్రమాదం తప్పింది. గాయాలైన వ్యక్తి భీమ్రావుపల్లి గ్రామానికి చెందిన నర్సింలుగా గుర్తించారు. ఒక ద్విచక్ర వాహనం పాక్షికంగా దెబ్బ తిన్నది.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ఆర్టీసీ ఉద్యోగి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** పరిగి ఆర్టీసీ డిపోలో దారుణం జరిగింది. ఆర్టీసీ ఎంప్లాయ్ కుద్దూస్ (56) ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. తలకు తీవ్రగాయం అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. డిపో నుండి బయటకు వస్తుండగా ముందు నుంచి బస్సు ఢీకొట్టిందదని సిబ్బంది అంటున్నారు. పరిగి బస్ డిపోలో డిప్యూటీ సూపరింటెండెంట్ మెకానిక్ గా మృతుడు పని చేస్తున్నాడు. మరో మూడేళ్ళ సర్వీస్ ఉండగా అదే డిపార్ట్మెంట్ లో మృత్యువాత పడ్డాడు......

## అందెశ్రీ మరణం తీరని లోటు

**హైదరాబాద్ పెన్ పవర్:** సుప్రసిద్ధ తెలంగాణా కవి అందెశ్రీ మృతి పట్ల సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తీవ్ర దిగ్బంతిని వ్యక్తం చేశారు. సోమవారం లాలాపేట లోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం లో అందెశ్రీ భౌతిక కాయానికి బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్., మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎం.పీ. రవి చంద్ర, ఇతర నాయకులతో కలిసి పద్మారావు గౌడ్ నివాళులర్పించారు. అందె శ్రీ తో తన వ్యక్తిగత అనుబంధాన్ని పద్మారావు గౌడ్ గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం తెలంగాణా సమాజానికి లోటని, తెలంగాణా సంస్కృతిని చాటి పేద ప్రజల గొంతుకగా నిలిచారని నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు, అభిమానులకు పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన అందెశ్రీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. తెలంగాణ సాహితీ లోకానికి, ముఖ్యంగా ప్రజా సాహిత్యానికి ఆయన చేసిన సేవలు అపారమైనవని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ నేల, నాటి ఆచారవ్యవహారాలు, సాంస్కృతిక విలువలు, సమాజ సమస్యలు, కార్మిక%-%బహుజన జీవనసత్యాలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ, అందెశ్రీ గారు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అని తెలంగాణ రాష్ట్ర గీతం తో పాటు ఎన్నో విప్లవాత్మక మరియు సామాజిక అంశాలపై గేయాలు రచించారు, అలాగే నిప్పుల వాగు వంటి పుస్తకాలు ఆయన సాహిత్య పటిమకు సాక్ష్యాలు. తెలంగాణ కవిత్వాన్ని ప్రజలకు దగ్గర చేసిన ప్రజాకవి అందెశ్రీ గారి మరణం తెలంగాణ సాహిత్యరంగానికి పూడ్చలేని లోటు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతినితెలియజేస్తున్నాను. దేవుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తున్నానని అన్నారు..

# తక్కెళ్ళపాడులో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం





**హైదరాబాద్ పెన్ పవర్:** దాచేపల్లి మండలం తక్కెళ్ళపాడు గ్రామం నందు ఆంధ్ర ప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించటంజరిగినది. ఈ శిబిరం నందు ఎదకురాని పశువులను మరియు గర్భకోశ వ్యాధులకు ఉచిత వైద్యం అందించటం జరిగినది. దూడలకు నట్టల నివారణ మందులు మరియు ఆరోగ్యం బాగోలేని పశువులకు వైద్యంఅందించటం జరిగినది. ఈ కార్యక్రమంనకు గ్రామ సర్పంచ్ కిచ్చ%శీ% శెట్టి లక్ష్మీనారాయణ, మరియు జనసేన మండల అధ్యక్షులు పాముల కిషోర్, కొప్పుల నాగేశ్వరరావు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులుడాక్టర్ బి. శ్రీనివాసరావు, తంగెడ పశు వైద్యాధికారి డాక్టర్ నార్ల చెన్నయ్య, మాచవరం పశు వైద్యాధికారి డాక్టర్ కే. వెంకటేశ్వర్లు, ఎల్ ఎస్ ఏ -బి. చంద్రశేఖర్, ఏహెచ్ఎస్ సిహెచ్ లావణ్య , గోపి, పూజిత, అక్షిత మరియురామకృష్ణ సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఈ శిబిరం నందు 70 గేదెలకు ఉచిత చికిత్స అందజేయడం జరిగినది.

# మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం కలిసింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తూ లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లు పంపిణీ చేస్తోంది. అన్ని వీడియో, ఫోటో ఆధారాలతో సహా ఎలక్షన్ కమిషన్ కి సమర్పించడం జరిగిందని అన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ ని కోరాం. కొంతమంది పోలీస్ అధికారులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారు. సీ విజిల్ యాప్ లో కంప్లైంట్ కూడా ఇస్తున్నాము. పోలీసు అధికారులకు కంప్లైంట్ ఇచ్చినా పట్టించుకోవడం లేదు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు. తగిన రీతిలో కాంగ్రెస్కు బుద్ధి చెబుతారని అన్నారు. ఇంత అధికార దుర్వినియోగం జరుగుతున్నా ఎన్నికల అధికారులు పట్టించుకోవడం లేదు. అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొని వచ్చాము. సెన్సిటివ్ పోలింగ్ బూతుల్లో కేంద్ర బలగాలను పెట్టాలని, సెన్సిటివ్ బూత్ వివరాలను కమిషన్ కి సమర్పించాము. ముఖ్యంగా మహిళా పోలీస్ అధికారులను, ఆశా, అంగన్వాడి వర్కర్లను అక్కడ నియమించి లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీ గుర్తించిన తర్వాతనే పోలింగ్ బూత్ లోకి అనుమతించాలని కోరాము. ఓటర్ ఐడి గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూతులకు పంపించకూడదు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా ఫేక్ ఓటర్ ఐడీలు తయారు చేశారు. ఫేక్ ఐడి కార్డుల వీడియోను ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించడం జరిగింది. ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా కాంగ్రెస్ అధికార దుర్వినియోగము, ఫేక్ ఐడీ కార్డుల వివరాలను అందించాము. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి తప్పకుండా అధికారులపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. యూసుఫ్ గూడాలో కాంగ్రెస్ కార్యాలయమును ఆనుకొని పోలింగ్ బూత్ ఉంది. కాంగ్రెస్ కార్యాలయం పక్కన పోలింగ్ బూత్ ఎలా పెడతారు. దీనికి సంబంధించి కూడా ఆధారాలను ఎన్నికల కమిషన్కు ఇచ్చాం. ముఖ్యమంత్రి రెండు సంవత్సరాలుగా ఆరు గ్యారెంటీలపై రివ్యూ పెట్టడానికి టైం దొరకలేదు. ఈరోజు 6 గ్యారంటీలపై రివ్యూ పెట్టడం ఎందుకు? మొదటి అసెంబ్లీలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. ఎన్నిసార్లు క్యాబినెట్ సమావేశం జరిగింది. అసెంబ్లీ జరిగింది. అయినా ఆరు గ్యారంటీలపై ఏనాడు రివ్యూ చేయలేదు. జూబ్లీహిల్స్ లో ఓటమి భయంతో ముఖ్యమంత్రి మోకాళ్లపై తిరుగుతున్నాడు. ఈరోజు ఆరు గ్యారెంటీలపై ముఖ్యమంత్రి రివ్యూ చేయడం జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేయడమే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయాలు రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా జూబ్లీహిల్స్ ఓటర్లు ముందే నిర్ణయించుకున్నారని అన్నారు.

# కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చింది



**హైదరాబాద్ పెన్ పవర్:**
సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారుల బృందం 12 మంది అనురాగ్ రంజన్, వటాప్రాజ్, కృష్ణ రూపావిశయన తన్వర్బృష్ట సిజివిశేష్ సింగ్తుషార్ సింగ్ఆదిత్య సింగ్ మయాంక్ ఖండేల్వాల్మణిమాల ఎన్విశాల్ సింగ్వార్ అక్షయ్ విలాస్ రితికా రాత్ కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో సాంప్రదాయబద్ధంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ విశిష్టతను తాళ్లపల్లి యాదగిరి గౌడ్ వివరించారు. ఆలయ చరిత్రను తెలుసుకొన్నఅధికారుల బృందం సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం
సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారులు మాట్లాడుతూ కోటగుళ్లను సందర్శించడం చాలా ఆనందంగా ఉందని, ఇక్కడి ఆలయాలు తమను ఎంతో ఆకట్టుకుందనితెలిపారు. రాతి కట్టడాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. సుమారు గంటపాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపి ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మహా ముత్తారండీటీ సందీప్, గణపురం ఆర్ఐ చెక్క దేవేందర్, గుడాల తిరుపతి రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ బోల్తా ఇద్దరికి గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**చాగలమర్రి జాతీయ రహదారిలో మద్దిరేవుల వంక సమీపంలో ఇసుక టిప్పర్ బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. బ్రేక్ ఫెయిల్ కావడం వల్ల టిప్పర్ అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తా పడినట్లు స్థానికులుతెలిపారు. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలతో తప్పించుకున్నారు. క్షతగాత్రులను లక్కిరెడ్డిపల్లె ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మరింత సమాచారం రావాల్సి ఉంది.

## అధికారిక లాంఛనాలతో అందెశ్రీ అంత్యక్రియలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలు సందర్శనార్థం అందెశ్రీ పార్థివ దేహాన్ని జయశంకర్ స్టేడియంలో ఉంచారు.ఈ క్రమంలోనే అందెశ్రీకి కడసారి నివాళులర్పించేందుకు పలువురు ప్రముఖులు, నేతలు లాలాపేటలోనీ స్టేడియం కి తండోపతండాలుగాతరలివచ్చారు. ఇప్పటికే అందెశ్రీ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావును ఆదేశించారు. దీంతో ఘట్కేసర్ లో అందెశ్రీ అంతిమ సంస్కారాలు జరగనున్నట్లుగా
సమాచారం.

## ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ లో ఔట్ సోర్సింగ్, కాంటాక్ట్ కార్మికుల ధర్నా

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ లో ఔట్ సోర్సింగ్, కాంటాక్ట్ కార్మికులు ధర్నాకు దిగారు. ఐఐటీలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేసారు. కాంట్రాక్టు ఉద్యోగాల్లో అర్హులకు కాకుండా లంచాలు తీసుకుని ఇతరులకు ఇచ్చారని ఆరోపించారు.విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఐఐటీలో పని చేస్తున్న కార్మికులకు కొన్ని నెలలుగా టైంకి జీతం రావడం
లేదంటూ ఆందోళన చెందారు. 500 మందికి పైగా కార్మికులు ఐఐటీ హైదరాబాద్ ముందు బైఠాయించారు.డీఎస్పీ సత్తయ్య ఘటన స్థలానికి చేరుకుని కాంట్రాక్టు ఏజెన్సీతో చర్చలు జరిపారు.

## ఈవీఎంల తరలింపుకు అధికారులు సిద్ధం

**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో భద్రపరిచిన ఈవీఎం లను పోలింగ్ స్టేషన్లకు తరలించే ప్రక్రియ ముగిసింది.

నాలుగు లక్షల పైగా ఓటర్లు 400కు పైగా పోలింగ్ బూతులు కలిగిన నియోజకవర్గం లో ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన అధికారులు ఈవీఎంలతో ఆయా ప్రాంతాలకు చేరుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.
ఉదయానికి పోలింగ్ కేంద్రాల అధికారులు కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం కి చేరుకోగా, వారికి కేటాయించిన ఈవీఎంలను అందజేసి ప్రత్యేక వాహనాలలో తరలించారు.

## మంత్రి బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్



హైదరాబాద్ పెన్ పవర్:సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్,పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్ ను మంత్రులు పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి కి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 15 వ లోకసభ లో మా సహచర ఎంపీ. భారత క్రికెట్ జట్టు కి నాయకత్వం వహించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో కేబినెట్ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి ఈరోజు బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్ కు అభినందనలు శుభాకాంక్షలు . అయన రాక ద్వారా తెలంగాణ లో పూర్తి స్థాయి మైనార్టీ లకు సంబంధించిన అన్ని అంశాలు ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ అన్ని రకాల వారికి న్యాయం జరుగుతుంది. ఈరోజు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ,మైనార్టీ భవిషత్ కి సంబంధించి ప్రభుత్వ,రాజకీయ కార్యక్రమాలు అందరం కలిసి పని చేస్తామనిఅన్నారు.

## కోదాడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎనిమిదవ రోజు అన్నదాన కార్యక్రమం.



హైదరాబాద్ పెన్ పవర్:సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు అన్ని మాలాధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు అన్నదాత వంకాయలపాటి మధుసూదన్ రావు ధర్మపత్ని భద్రమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు పెరుగు దాత వి.ఎన్.ఆర్ నకిరేకల్ డైరీ మారేడు పుల్లారెడ్డి ధర్మపత్ని నాగమణి. ప్రతిరోజు కార్తీకమాసం పురస్కరించుకొని ఉదయం, సాయంత్రం ప్రత్యేక అలంకరణతో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 550 మంది స్వాములు పాల్గొన్నారు. ఈరోజు సామలకు లడ్డు ప్రసాదంగా బహుకరించి చిన వారు దోసపాటి శ్రీనివాసరావు ధర్మపత్ని ఉష. అయ్యప్ప స్వాములకు సేవ చేసుకునేందుకు కృష్ణవేణి గ్రూప్ సభ్యులు సహకరించడం జరిగిందని తెలియజేశారు. ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని శివాలయం అర్చకులు దివాకర్ శర్మ ఆధ్వర్యంలో 365 రుద్రాక్ష మాలలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా రామ్మూర్తి, గజ్జి సోమేశ్వరరావు, స్వరాభి నరసయ్య, వంకాయలపాటి నాగేశ్వరరా వు,( సుబ్బిశెట్టి),కొక్కు లక్ష్మీనారాయణ, చంటి, గడియారం శ్రీనివాసరావు, బాడిచె సత్యం ,రామనాథం, సైదులు, వెంకట్ నారాయణ, పుల్లయ్య అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘాలు ఆయిల్ ఫామ్ పంటను ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**




హైదరాబాద్ పెన్ పవర్:ఆయిల్ పామ్ సాగును వ్యవసాయ సహకార సంఘా లు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అన్నారు. సోమవారం సమీకృ త జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తృత పరిచే దిశగా,రైతులను వ్యవసాయ శాఖ, అధికారు లు,సహకార సంఘాల, మండల చైర్మన్ లు ప్రోత్సహించాలని, అధిక సంఖ్యలో రైతులతో సమావేశా లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం అవుతున్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ,6 నుంచి 8 నెలల లోపు నిర్మాణం పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు లో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి ప్రోత్సాహకం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి 3 సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చుని, నాల్గవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని
ఆయిల్ పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్లు వరకు రాబడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కజొన్న , మిర్చి, కూరగాయలు, వేరుశనగ అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చని , వరి, పత్తి వంటి పంటలతో పోలిస్తే ఆయిల్పామ్ సాగుతో చేకూరే ప్రయోజనాలు రైతులకు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, రైతులు ఆయిల్పామ్ సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# 'మాయావినోదం' లో మేజిక్ రాజా.




హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం రాత్రి జరిగిన 'మాయావినోదం' మేజిక్, మిమిక్రి, మైమ్ ముగింపు వేడుకలలో స్థానిక ప్రముఖ ఇంద్రజాలికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా పాల్గొన్నారు. శుక్రవారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకలలో ఆదివారం రాజా హాజరై ఫ్లాష్ మేజిక్ ప్రదర్శించి, ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాల కృష్ణ, కార్యక్రమ నిర్వాహకులు కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, జీవీఎన్ రాజు, మల్లం రమేష్, సామల వేణు, మిమిక్రీ శ్రీనివాస్, మైమ్ మధు, కిన్నెర కార్యదర్శి మద్దాలి రఘురామ్ చేతుల మీదుగా జ్ఞాపిక, సర్టిఫికెట్ ను అందుకున్నారు. కాగా ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్రం నుండి కొద్దిమంది కళాకారులను మాత్రమే ప్రదర్శనల కోసం ఎంపిక చేయగా.. వారిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మేజిక్ రాజాకు మాత్రమే అవకాశం దక్కడం విశేషం. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు, రామగుండం యూ ట్యూబర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, రాజాకు అభినందనలు తెలిపారు.

# ఎల్ఐసి ఆధ్వర్యంలో ప్లేట్ల పంపిణీ కార్యక్రమం...

హైదరాబాద్ పెన్ పవర్:ఆత్మకూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమా రాణి ఆధ్వర్యంలో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పాండు రంగానాయక్ తో కలిసి 350 ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్ మాట్లాడుతూ, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాణి విజ్ఞప్తి మేరకు ఎల్ఐసి స్టాఫ్ అందరం కలిసి విద్యార్థులకు 350 ప్లేట్లు అందచేసామని ఇంకా 150 ప్లేట్లు త్వరలోనే అందిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏవో రాజశేఖర్ నాయక్, ఏ. ఎస్ జి ఏ శోభారాణి, అసిస్టెంట్ సుచిత్ర, ఐసీయూ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, సెక్రటరీ ం రవికుమార్, జాయింట్ సెక్రెటరీ నాగన్న, ప్రవీణ్, లియాఫీ అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ట్రెజరర్ రాంబాబు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు చదువులలో రాణించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆటలలో రాణించిన ట్లుగానే విద్యార్థులు చదువులలో రాణించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంథని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో ప్రిన్సిపల్ శ్రీనాథ్ అధ్యక్షతన విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఇటీవల 11 వ కాళేశ్వరం జోనల్ స్థాయి జోనల్ మీట్ ఆటల పోటీలు జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ జోనల్ మీట్ లో మంథని గురుకుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మూడు కేటగిరీలో ఆటల పోటీలు నిర్వహించారు. అండర్ 14, అండర్ 17, అండర్ 19 కేటగిరీలలో పోటీలు నిర్వహించగా అండర్ 14, అండర్ 17, ఓవరాల్ ఛాంపియన్షిప్ మంథని గురుకులం కైవసం చేసుకుంది. అండర్ 14 కేటగిరిలో కబడ్డీ, క్యారం విభాగాలలో ప్రథమ బహుమతి, ఖో ఖో విభాగంలో ద్వితీయ బహుమతి, అండర్ 17 కేటగిరిలో ఖో ఖో, హ్యాండ్ బాల్ విభాగలలో ప్రథమ బహుమతి, టెన్నికాయిట్ ద్వితీయ బహుమతి, అండర్ 19 కేటగిరిలో బాల్ బ్యాట్మెంటన్ విభాగంలో ప్రథమ బహుమతి, కబడ్డీ, ఖో ఖో, హ్యాండ్ బాల్, విభాగాలలో ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు. విద్యార్థుల ఉద్దేశించి ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ ఆటలలో గెలుపోటములు సహజమని అన్నారు. ఒక ఆటలో ప్రణాళిక ఇంత అవసరమో చదువులో కూడా అవసరమేనని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థిలో ప్రత్యేకమైన నైపుణ్యం దాగి ఉంటుందని, దానిని విద్యార్థి గుర్తించాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు కైవసం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల విజయంలో ప్రతినిత్యం శిక్షణ అందించిన పిడి రమేష్, పి ఈ టి పుష్పలత లను అభినందించి సన్మానించారు. విద్యార్థులకు ఎస్కార్ట్ టీచర్లుగా అనునిత్యం కంటికి రెప్పలా కాపాడిన వైస్ ప్రిన్సిపల్ నవీన్, ఉపాధ్యాయులు స్వామి, సుధాకర్, సాంబయ్య, లైబ్రేరియన్ హసన్ సాహెబ్ లను ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. అనంతరం మంథని పురవీధుల వెంబడి విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రవి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ చైర్మన్ దార మధు, సీనియర్ అధ్యాపకులు సరిత, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట మెడికల్ కాలేజీలో 83కు చేరిన పీజీ సీట్లు

- **కొత్తగా రేడియాలజీ, ఆర్థోపెడిక్ విభాగాల్లో 8 పీజీ సీట్లు మంజూరు**
- **అనతి కాలంలోనే 18 స్పెషాలిటీలలో పీజీ కోర్సులు**
- **ఉస్మానియా, గాంధీ, వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీల స్థాయిలో సిద్దిపేట వైద్య కాలేజీ**
- **సంతోషం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**హైదరాబాద్ పెన్ పవర్:** సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల జిఎంసి,కు మరో 8 పీజీ సీట్లు మంజూరు అయినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో సిద్దిపేట లో మెడికల్ కళాశాల మంజూరు చేసుకున్నామని ప్రారంభం చేసుకున్న తొలి నాళ్ళలోనే వైద్య కళాశాలలో పీజీ వైద్య విద్య కూడా ప్రారంభం చేసుకున్నామని చెప్పారు.. మొదట్లో 13 సీట్లతో పీజీ విద్య ప్రారంభం చేసుకోగ అన్ని స్పెషాలిటి కోర్స్ లు ఏర్పాటు చేయాలనీ ఉద్దేశ్యం తో సంవత్సరానికి కొన్ని కోర్స్ తెచ్చుకుంటున్నామని చెప్పారు. కొత్తగా రేడియాలజీ లో 4 సీట్లు, ఆర్థో పెడిక్ లో 4 సీట్లు మంజూరు చేసుకున్నామని ఇప్పటికి 75 పీజీ సీట్లు ఉండగా ఈ 8 సీట్ల తో 83 కు పెరిగియాన్నారు. దీనితో 18 స్పెషాలిటి లలో పీజీ కోర్స్ లు ఉన్నాయని, ఇది రాష్ట్రం లోని ఉస్మానియా, గాంధీ, వరంగల్ లోని కాకతీయ వైద్య కళాశాల తరువాత సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల లోనే అత్యధిక పీజీ కోర్స్ ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు.. సిద్దిపేట లో వైద్య విద్య పూర్తి చేసి ఇక్కడే పీజీ కోర్స్ కూడా పూర్తి చేయాలనే లక్ష్యం తో సిద్దిపేట వైద్య కళాశాల మరింత ముందుకు పోతుందని అన్ని వసతులతో, విద్యార్థుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కళాశాల ను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు.. ఎం బి బి ఎస్ పూర్తి చేసిన విద్యార్థుల ఈ విద్యాసంవత్సరం నుండి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనతి కాలంలోనే సిద్దిపేట వైద్య కళాశాలకు 18 స్పెషాలిటీలలో పీజీ కోర్సులు

ఉస్మానియా, గాంధీ, వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీల స్థాయిలో సిద్దిపేట వైద్య కాలేజీ

ఫలిస్తున్న హరీష్ రావు ప్రయత్నం.

సిద్దిపేట వైద్య కళాశాల ఏర్పాటు అయిన అనతి కాలం లోనే 18 స్పెషాలిటి పీజీ కోర్సు లు ఏర్పాటు కావడం ఉస్మానియా, గాంధీ, కాకతీయ వైద్య కళాశాల స్థాయి లో సిద్దిపేట కళాశాల చేరింది.. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారి ముందు చూపు ఆలోచన ఫలిస్తుంది. కళాశాల ప్రారంభం నుండే హరీష్ రావు గారు

మంత్రి గా ఉండి పీజీ కోర్స్ తీసుకొచ్చారు. సిద్దిపేట లో మెడిసిన్ చదివిన విద్యార్థి, సిద్దిపేట లోనే పీజీ చేయాలి, అదేవిదంగా పేద విద్యార్థుల కు పూర్తి స్థాయి వైద్య విద్య అందాలని హరీష్ రావు గారు ముందు చూపుతో పీజీ కోర్స్ లు సీట్లు తీసుకొచ్చారు.. దానికి అనుగుణంగా కొత్తగా 8 సీట్లు మంజూరు తో రెండు కోర్స్ లు రావడం తో 18 స్పెషాలిటి పీజీ కోర్స్ లు పెరిగి రాష్ట్ర స్థాయి ప్రభుత్వ వైద్య కళాశాల స్థాయి లో సిద్దిపేట వైద్య కళాశాల కు దక్కింది.

# ప్రభుత్వ పాఠశాలకు గ్యాసు పొయ్యి వితరణ



**హైదరాబాద్ పెన్ పవర్:**పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండి పెట్టడానికి ప్రభుత్వం ఇంతవరకు గ్యాసు పొయ్యిని మంజూరు చేయలేదు. బడిలో మధ్యాహ్నం భోజనంను కట్టెల పొయ్యి మీదనే తయారు చేసేవారు. కట్టెల పొయ్యి పొగమూలంగా వంటవాళ్ల ఆరోగ్యం చెడిపోయేది. అప్పుడప్పుడు వంటకాలు కూడా పొగచూరేది. ఈ సమస్యను అధిగమించడానికి కమల ఫౌండేషన్ అధ్యక్షుడు, పాఠశాల ఆంగ్లోపాధ్యాయుడు సాదుల వేంకటేశ్వర్లు ముందుకు వచ్చారు. మండలంలోని మూలసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ కొరకు గ్యాసు పొయ్యి, సిలిండరు, ప్రెసర్ కుక్కర్ ను కమల ఫౌండేషన్ అధ్యక్షుడు, ఆంగ్లోపాధ్యాయుడు సాదుల వేంకటేశ్వర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్ కు అందించారు. అలాగే బడి పిల్లలకు పోషకాహారాన్ని అందించడానికి, ఒక నెలకు సరిపోయే నిత్యావసర వంట సరుకులను వంటవాళ్లకు వితరణ చేశారు. ఇటీవలనే సాదుల వేంకటేశ్వర్లు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ద్వారా మూడు తరగతి గదులను విద్యుదీకరించి గాలిపంకలను బిగించారు. తన తల్లి పేరున ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ కమల ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఆంగ్లోపాధ్యాయుడు సాదుల వెంకటేశ్వర్లుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్ ఉపాధ్యాయులు దబ్బెట రాములు, లోకిని సదానందం, మానుపాటి రాజన్న, కూకట్ల తిరుపతి, గర్రెపల్లి రమ, జూపాక రజిత తదితరులు పాల్గొన్నారు

# గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** సినీ ఫక్కిలో జరిగిన గంజా అక్రమ రవాణాలను చంద్రగిరి పోలీసులు చాకచక్యంగా ఛేదించారు . ఈ వివరాలను తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు, సోమవారం మీడియా సమావేశంలో వెల్లడించారు గంజాయి అక్రమ రవాణాపై సమాచారం అందడంతో, చంద్రగిరి డిఎస్పీ ప్రసాద్, పాకాల సిఐ మరియు చంద్రగిరి ఏం.ఆర్.ఓ, చంద్రగిరి సీఐ ఎం. సురేష్ కుమార్, ఆర్సి పురం ఎస్ఐ ఎం. భక్తవత్సలం, చంద్రగిరి ఎస్ఐ వై. అనిత బృందం ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నాయుడుపేట జాతీయ రహదారి (%చీఎ%-140) తువ్వ చేనుపల్లి గ్రామ సమీపంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టింది.

ఒరిస్సా నుండి తమిళనాడు రాష్ట్రానికి చెందిన పొన్ను స్వామి సెల్వరాజ్ గంజాయి అక్రమ రవాణాను సినీ పక్కిలో తరలిస్తుండగా చంద్రగిరి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ముద్దాయి తరలిస్తున్న కారులో సాదారణ తనికీ చేయగా ఏ విదమైన గంజాయి కనబడలేదు. అనుమానంతో పోలీస్ జాగిలం సహాయంతో తనికీ చేయగా జాగిలం కారులో డాష్ బోర్డు, గేర్ బాక్స్, టైర్ స్టెప్ భాగంలోఉన్నట్టు కనిపెట్టింది. మరింత తనిఖీ చేయగా వాహనంలో దాచిన 27 ప్యాకెట్ల గంజాయి మొత్తం 32.730 కిలోలు దొరికాయి. రి వాహనం నడుపుతున్న పొన్నుస్వామి సెల్వరాజ్ ను ఆరెస్ట్ చేశారు. వాహనంలో దొరికిన గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, వాహనాన్ని స్వాధీనం చేసుకొని, మొత్తం సుమారు రూ. 6 లక్షల విలువైన సొత్తును జప్తు చేశారు.

# జూబ్లీహిల్స్లో జెండా పాతేది ఎవరు..?

హైదరాబాద్ పెన్ పవర్:
తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆసక్తి ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికకు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి,ఈరోజు ఉదయం కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, బొటానికల్ గార్డెన్ లో ఎన్నికల సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పగించారు. ఈ పోలింగ్ మంగళవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.
గత ఎన్నికలతో పోలిస్తే గంట సమయం అదనంగా ఉంది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 4 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 58మంది బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ హఠాన్మరణంతో ఖాళీ అయిన స్థానం భర్తీ కోసం నిర్వహిస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సర్వం సిద్ధమైంది.
జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నా యి. ఉప ఎన్నికలో 4లక్షల 1వెయ్యి 365 మంది ఓట ర్లు అర్హులుగా ఉన్నారు. వారిలో 2లక్షల 8వేల 561 మంది పురుషులు, 1లక్ష 92వేల 779మంది




మహిళలు, 25మంది ఇతరులు ఉన్నారు.
నియోజకవర్గంలో 18మంది సర్వీసు ఓటర్లు, 123 మంది విదేశీ ఓటర్లు ఉన్నారు. మొత్తం 1,908 మంది ఓటర్లు వికలాంగులు, 6,859 మంది 18 నుండి 19 సంవత్సరాల వయస్సు గల మొదటిసారి ఓటర్లు ఉన్నారు. 85ఏళ్లు పైబడిన వారు సీనియర్ పౌరుల సంఖ్య 2,134మంది ఉన్నారు. 139 భవనాలలో 407 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.
ఒక్కో స్టేషన్కు 986 ఓటర్లు ఉన్నారు. అత్యధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ స్టేషన్ నెంబర్ 9లో 1,233 మంది ఉండగా... అత్యల్పంగా పోలింగ్ స్టేషన్ నెంబర్ 263లో 540మంది ఉన్నారు. 11 పోలింగ్ కేంద్రాల్లో 1,200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



హైదరాబాద్ పెన్ పవర్:సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ రెవెన్యూ, అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 339 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీరేశ్వరస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

హైదరాబాద్ పెన్ పవర్: మూడవ కార్తీక సోమవారంనాడు వీరేశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామునే దగ్గరలో ఉన్న పవిత్ర వృద్ధ గౌతమి నదిలో భక్తులు స్నానాలు ఆచరించారు. పంచామృతాభిషేకం లో పాల్గొన్నారు. 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో దీపాలు వెలిగించి కార్తీక దామోదరుణ్ణి ఆరాధించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత ప్రసాద వితరణ జరిగింది. స్థానిక క్షేత్రీయ పరిషత్ ఆర్థిక సహాయంతో మూడవ సోమవారం భక్తులు అన్న ప్రసాద వితరణ జరిగింది. భక్తి పూర్వకంగా స్వామి వారిని అమ్మవారి ని బక్తులు దర్శించుకున్నారు. ముందస్తు జాగ్రత్తగా మెడికల్ క్యాప్ ఏర్పాటు చేసారు. ఏర్పాట్లుకొను ఆలయ చైర్మన్ శ్రీ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ పర్యవేక్షించారు.

## కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పదో తరగతి చదివే విద్యార్థులకు ఫీజులు చెల్లించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ పెన్ పవర్:కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్-అక్కనపేట-కోహెడ-బెజ్జంకి-మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 10.వ. తరగతి చదివే 1,118 మంది విద్యార్థిని విద్యార్థులకు 1,41,025 పరీక్ష ఫిజుల మొత్తాన్ని
కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తన వేతన డబ్బులను సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ చెక్ ను బిజెపి పార్టీ శ్రేణుల ద్వారా అందజేశారు.
ప్రభుత్వ స్కూల్లో చదివే టెన్త్ విద్యార్థులందరికీ పరీక్ష ఫిజు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కలెక్టర్ కు చెల్లించినందున టెన్త్ చదివే విద్యార్థులు వారి తల్లితండ్రులు పరీక్ష ఫిజు చెల్లించనవసరం లేదు!
కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కోహెడ మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.. బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు.

హైదరాబాద్ పెన్ పవర్:నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 12 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. వినాయక నిమజ్జనం అనంతరం మిగిలిన విగ్రహాలు, వ్యర్థాలు తొలగించాలని, భూగర్భ డ్రైనేజ్ పొంగి పొర్లుతున్నది పరిష్కరించాలని, ఎన్.జి.వో. కాలనీ లో చెట్లు పెరిగి పాముల బెడద ఎక్కువగా ఉందని, బండారు కాలనిలో మా ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గార్బేజ్ పాయింట్ తొలగించాలని, చింతల చేను, ఎరుకుల కాలనీ స్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని, హతీరాంజీ కాలనీ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను ఆపాలని, భూపాల్ హౌసింగ్ కాలనిలో ఉన్న పార్కుని అభివృద్ధి చేయాలని, రైతుబజార్ వద్ద రోడ్డు పై కూరగాయల వ్యాపారాలు అరికట్టాలని, రాజీవ్ గాంధీ కాలనిలో రోడ్లపై గుంతలు పూడ్చాలని, దోమల నివారణకు మందులు చల్లాలని, జగజీవన్ రామ్ పార్కు కమ్యూనిటీ హాల్ నందు ఇస్తానుసారం బాడుగలు వసూలు చేస్తున్నారు నియంత్రించాలని కోరారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని డిప్యూటీ కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఊహాగానాలు

హైదరాబాద్ పెన్ పవర్:
కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్న నేపథ్యంలో నవంబర్ చివరి నాటికి సీఎం మార్పు ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ వార్తల వేళ సీఎం సిద్ధరామయ్య కు కాంగ్రెస్ అధిష్ఠానం షాక్ ఇచ్చింది. త్వరలో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న సిద్ధరామయ్య.. అక్కడ పార్టీ సీనియర్ నేతలతో భేటీ అయ్యేందుకు సమయం కోరగా అందుకు అధిష్ఠానం నిరాకరించినట్లు తెలిసింది.ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధరామయ్య ఈనెల 15న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులను కలిసేందుకు సమయం కోరగా.. కేంద్ర నాయకత్వం సమయం ఇవ్వడానికి నిరాకరించిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. భేటీ అవసరం లేదంటూ సిద్ధరామయ్యకు అధిష్ఠానం స్పష్టం చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. సిద్ధరామయ్య వర్గంలోని ఎమ్మెల్యే రాఘవేంద్ర హిట్నాల్.. ఎమ్మెల్యేలు, మంత్రులకు ఢిల్లీలో విందు ఏర్పాటు చేశారు. తన సోదరుడు, కొప్పల్ ఎంపీ రాజశేఖర్ హిట్నాల్ నివాసంలో జరిగిన ఈ సమావేశం బలప్రదర్శన కోసం ఏర్పాటు చేసిందిగా ప్రచారం జరుగుతోంది. ఇక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రస్తుతం ఢిల్లీలో పర్యటిస్తున్నారు. వారం వ్యవధిలో డీకే ఢిల్లీకి వెళ్లడం ఇది రెండోసారి. 'ఓట్ చోరీ' అంశం విషయంలో ఆయన రాజధానిలో పర్యటిస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే చేపట్టాలి



హైదరాబాద్ పెన్ పవర్:సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ కె. హైమావతి వినతులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 200 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషనులో కుక్కల బెడదను నివారించాలి



హైదరాబాద్ పెన్ పవర్: రాజమండ్రి రైల్వే స్టేషనులో కుక్కల బెడదను నివారించాలని రాజమండ్రి రైల్వే స్టేషన్ అధికారులు మేనేజర్ ఏవీఎస్ రంగనాథ్, సుంకర చంద్రమౌళి, రోహిత్ కుమార్, రైల్వే స్టేషన్ అభివృద్ధి అడ్వైజరీ బోర్డు కమిటీ సభ్యులు పివి సుబ్రమణ్యం, యానాపు ఏసు, ఎన్ పరశురాం, కృష్ణచార్యులు, ముంగండి సూర్యనారాయణ తదితరులు కోరారు. ఈమేరకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ కి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో అతి పెద్ద రైల్వే స్టేషన్ గా ఉన్న రాజమండ్రి రైల్వే స్టేషన్ ద్వారా ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణికులు తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారని, అయితే ఇటీవల కాలంలో స్టేషన్ ప్రాంగణం, ప్లాట్‌ఫారమ్‌లలో వీధి కుక్కలు ఎక్కువగా తిరుగుటూ ఉండడం వలన ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులను ఆదేశించి కుక్కల బెడదను శాశ్వతంగా నివారించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్

హైదరాబాద్ పెన్ పవర్:
తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది.ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని
స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది.ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరపు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ ప్రక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

జగిత్యాల, పెన్ పవర్:
ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, రాజ గౌడ్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి అదనపు కలెక్టర్లు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.




కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూదన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు,తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చీరలు,మిక్సీలు పంచుతున్నారు

హైదరాబాద్ పెన్ పవర్:
జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తూ లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లు పంపిణీ చేస్తోంది. అన్ని వీడియో, ఫోటో ఆధారాలతో సహా ఎలక్షన్ కమిషన్ కి సమర్పించామని బీఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రకటించారు. హరీష్ రావు నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం.. ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలపై ఫిరయాదు చేసింది. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ ని కోరామని.. కొంతమంది పోలీస్ అధికారులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని ఆరోపించారు. సీ విజిల్ యాప్ లో కంప్లైంట్ కూడా ఇస్తున్నామని.. పోలీసు అధికారులకు కంప్లైంట్ ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారు అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇంత అధికార దుర్వినియోగం జరుగుతున్నా ఎన్నికల అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొని వెళ్లామని.. సెన్సిటివ్ పోలింగ్ బూతుల్లో కేంద్ర బలగాలను పెట్టాలని, సెన్సిటివ్ బూత్ వివరాలను కమిషన్ కి సమర్పించామమన్నారు. ముఖ్యంగా మహిళా పోలీస్ అధికారులను, ఆశా, అంగన్వాడి వర్కర్లను అక్కడ
నియమించి లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీ గుర్తించిన తర్వాతనే పోలింగ్ బూత్ లోకి అనుమతించాలని కోరామన్నారు. ఓటర్ ఐడి గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూతులకు పంపించకూడదని.. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా ఫేక్ ఓటర్ ఐడీలు తయారు చేశారు. ఫేక్ ఐడి కార్డుల వీడియోను ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించడం జరిగిందన్నారు. ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా కాంగ్రెస్ అధికార దుర్వినియోగము, ఫేక్ ఐడీ కార్డుల వివరాలను అందించాము. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి తప్పకుండా అధికారులపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. యూసుఫ్ గూడాలో కాంగ్రెస్ కార్యాలయమును ఆనుకొని పోలింగ్ బూత్ ఉంది. కాంగ్రెస్ కార్యాలయం పక్కన పోలింగ్ బూత్ ఎలా పెడతారు. దీనికి సంబంధించి కూడా ఆధారాలను ఎన్నికల కమిషన్కు ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి రెండు సంవత్సరాలుగా ఆరు గ్యారెంటీలపై రివ్యూ పెట్టడానికి టైం దొరకలేదు. ఈరోజు 6 గ్యారంటీలపై
రివ్యూ పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. మొదటి అసెంబ్లీలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. ఎన్నిసార్లు క్యాబినెట్ సమావేశం జరిగింది. అసెంబ్లీ జరిగింది. అయినా ఆరు గ్యారెంటీలపై ఏనాడు రివ్యూ చేయలేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో ఓటమి భయంతో ముఖ్యమంత్రి మోకాళ్లపై తిరుగుతున్నాడని.. ఈ రోజు ఆరు గ్యారెంటీలపై ముఖ్యమంత్రి రివ్యూ చేయడం జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేయడమేనని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయాలు రాష్ట్ర ప్రజలకు అర్థమైందని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా జూబ్లీహిల్స్ ఓటర్లు ముందే నిర్ణయించుకున్నారని స్పష్టం చేశారు.